



మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం






శనివారం 1 ఆగష్టు 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 2


## సుదీర్ఘకాలం పోలీసు శాఖలో సేవలు అందించడం అభినందనీయం

భానుపురి /సూర్యాపేట ఎస్పీ కార్యాలయం



సూర్యాపేట జిల్లా ఆత్మకూరు పోలీస్ స్టేషన్ నందు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న షేక్ దస్తగిర్ శుక్రవారం ఉద్యోగవిరమణ పొందినారు. ఈ సంద ర్భంగా ఉద్యోగవిరణ పొందిన ఏఎస్ఐని వారి కుటుం బ సభ్యులు, స్నేహితుల సమక్షంలో జిల్లా పోలీస్ కార్యలయంలో ఎస్పి కె.నరసింహ ఘనంగా సన్మా నించారు, ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియ జేశారు. పోలీసు డిపార్ట్మెంట్ నందు సుదీర్ఘ కాలం సేవలు అందించడం గొప్ప విషయం అని, అభినం దనీయం అని వారి సేవలను అభినం దించారు, ఈ ఉద్యోవిరమణ అనంతరము వారి కుటుంబ సభ్యుల అందరితో సుఖ సంతోషాలతో గడపాలని అని, ప్రజా సేవలో పాల్గొనాలని కోరుకుం టున్నాము అని తెలిపినారు. రిటైర్మెంట్ అనేది వయస్సు కే కానీ మనసుకు కాదు నచ్చిన పనిలో కృషి చేయాలని అన్నారు.అధికారులు, తోటి ఉద్యోగులు, స్నేహితులు బంధువులు మాట్లాడుతూ విధులలో అంకితభావంతో, బాధ్యతతో పని చేసేవారనీ, కష్టపడే తత్వం కల వారని, అధికారులకు, క్రిందిస్తాయి సిబ్బందితో కలుపుకుని పోయేవారు అని తెలిపినారు.. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, ఏవో మంజు భార్గవి, డిఎస్పీ నరసింహ చారి, పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్సై రామచందర్ గౌడ్, ఆర్ఐ ప్రవీణ్ కుమార్, జానయ్య, వెల్ఫేర్ ఎస్ఐ సాయిరాం, రిటైర్డ్ పోలీసు సంఘం కృష్ణా రెడ్డి, అబ్దుల్లా, పోలీస్ సంఘం సభ్యులు వెంకన్న, అంజన్ రెడ్డి, నరసింహారావు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## పేద ఆర్యవైశ్యులకు అండగా మాడుగుల నవీన్ కుమార్

భానుపురి /సూర్యాపేట టౌన్




సూర్యాపేట పట్టణానికి చెందిన పేద ఆర్యవైశ్యులకు సూర్యాపేట పట్టణ యువజన విభాగం అధ్యక్షులు మాడుగుల నవీన్ కుమార్ తన దాతృత్వాన్ని చాటుకున్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నూతన వ్యవసాయ మార్కెట్ లో అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న మిట్ట లక్ష్మితోపాటు చదువులో రాణిస్తూ ఆర్థికంగా వెనుకబడి ఉన్న కందిబండ అనిల్ కుమార్, బుస్సా జ్ఞాన సాయి, బుద్ధ శరత్ కుమార్ ,కొండూరు రవి లకు విద్య వైద్యం నిమిత్తం 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడి ఉన్నఆర్యవైశ్యులకు ప్రోత్సాహం అందించుటకు సూర్యాపేట పట్టణ యువజన సంఘం ముందు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బేలిదే శ్రీనివాసులు, గౌరవ సలహాదారులు ఉప్పల సత్యనారాయణ ఆర్గనైజింగ్ సెక్రటరీ సోమ ప్రవీణ్ పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం కార్యదర్శి బోనాల నాగరాజు కోశాధికారి బచ్చు జగన్ ఉపాధ్యక్షులు పాలవరపు శ్రీనివాస్ సంయుక్త కార్యదర్శి లు ఉప్పల రాజశేఖర్ , ఉప్పల రాజేష్, సోమశేఖర్, మొరిశెట్టి నాగరాజు, వంగవీటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం ఉపాధ్యక్షులుగా వెంపటి శబరినాథ్

భానుపురి /హైదరాబాద్



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం ఉపాధ్యక్షులుగా వెంపటి శబరినాథ్ నియామకమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ నియామక పత్రాన్ని అందజేశారు. సూర్యాపేటకు చెందిన వెంపటి శబరినాథ్ 2018 సంవత్సరం నుండి వాసవి క్లబ్బులో వివిధ హోదాల్లో సేవ లందించారు. ఇటీవల జరిగిన ఆర్యవైశ్య మహాసభ పట్టణ ఎన్నికల్లో సైతం తన వంతుగా సేవలు అందించ డంతోపాటు ఆర్యవైశ్య మహాసభ సభ్యత్వ సేకరణలో ముందుండి తనదైన శైలిలో అత్యధికంగా సభ్యత్వాలు సేకరించి రాష్ట్ర మహాసభ దృష్టిని ఆకర్షించారు. వీరు చేస్తున్న సేవలకు గాను రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ లో స్థానం సంపాదించడం పట్ల పలు వురు ఆర్యవైశ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## తక్షణమే 8వేల కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలి




భానుపురి/సూర్యాపేట టౌన్

రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫీజు బకాయిలు 8 వేల కోట్లు విడుదల చేయాలని కోరుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీసీ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో 8 వేలకోట్ల పెండింగ్ బకాయిలు విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫల మైందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల స్కాలర్షిప్ లు రాక చదువుకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . తక్షణమే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోతే రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వీరబోయిన లింగ యాదవ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు రాజబోయిన సుమన్, ప్రధాన కార్యదర్శి పరాల సాయి, గణేష్. శివ చరణ్. తదితర విద్యార్థులు పెద్ద ఎత్తున, పాల్గొన్నారు.

## నేడు ఎఐటియుసి జిల్లా మహాసభలు




భానుపురి /సూర్యాపేట టౌన్

ఏఐటియుసి సూర్యాపేట జిల్లా మూడో మహాసభల ఏర్పాట్లకు ముస్తాబయింది. శుక్రవారం ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసరావు ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ జిల్లా మహాసభలకు ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు, సిపిఐ ఎమ్మెల్సీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లికంటి సత్యం, ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పాల్గొంటారని ఆయన తెలిపారు. జిల్లా నుంచి అధిక సంఖ్యలో కార్మికులు హాజరుకావాలని పిలుపు నిచ్చారు. వారివెంట ఏఐటియుసి గౌరవ చామల అశోక్ కుమార్, సిపిఐ పట్టణ కార్యదర్శి బుర వెంకటేశ్వర్లు, ఏ ఐ టి యు సి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాజారాం, సూర్యాపేట ప్రాంతీయ కార్యదర్శి సాయి బాబు ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు బూర సైదులు తదితరులు ఉన్నారు.

## రైల్వే కోసం మానవహారానికి పాఠశాలల మద్దతు



భానుపురి /సూర్యాపేట టౌన్

సూర్యాపేటకు రైల్వే మార్గం సాధన కోసం చేపట్టనున్న రైల్వే కోసం మానవహారం కార్యక్రమానికి ప్రైవేట్ పాఠశాలల మద్దతు లభించింది. ఈ సందర్భంగా రైల్వే సాధన సమితి కన్వీనర్ దేగల జనార్ధన్, కో-కన్వీనర్ రాచూరి ప్రతాప్, ఉద్యమ కోఆర్డినేటర్ బిక్కుమల్ల ఉపేందర్‌లు పాఠశాలల ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు ఆర్. ప్రకాశ్ రెడ్డి, హరి, రామసాని శ్రీనివాస నాయుడు, ఖమ్మంపాటి భిక్షం గౌడ్, పగడాల ఉపేందర్ రెడ్డిలను కలిసి రైల్వే కోసం నిర్వహించనున్న మానవహారానికి పాఠశాలల తరఫున సహకారం అందించాలని కోరారు.దసూర్యాపేటకు రైల్వే మార్గం సాధన జిల్లా సమగ్ర అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొంటూ, ఈ ప్రజా ఉద్యమంలో భాగంగా చేపట్టనున్న మానవహారానికి తమ పూర్తి సహకారం ఉంటుందని ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమానికి తమ ఆమోదం తెలుపుతూ అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఫైవ్ మెన్ కమిటీ మద్దతు ప్రకటించినందుకు రైల్వే సాధన సమితి ప్రతినిధులు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రైల్వే సాధనే లక్ష్యంగా నిర్వహించనున్న "రైల్వే కోసం మానవహారం" కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## ఆహా ఏమి రుచి తినరా మైమరిచి

భానుపురి /సూర్యాపేట ప్రతినిధి



ఆహా ఏమి రుచి తినరా మైమరచి అని ఒక సినీ గేయ రచయిత చెప్పిన విధంగా మానవుడికి ప్రకృతి ప్రసాదించిన కూరగాయల్లో బోడ కాకరకాయ ఒక్కటి. వీటిని అకాకరకాయ, అడవి కాకరకాయ అని పిలుస్తారు.మానవుడికి ప్రకృతి ప్రసాదించిన కూరగాయల్లో బోడ కాకరకాయ ఒక్కటి.చూడడానికి మామూలు కాకరకాయల్లాగానే ఉన్నా.. వీటి రుచిలో చాలా వ్యత్యాసం ఉంటుంది. బోడ కాకరకాయ అటవీ ప్రాంతంలో సహజంగా దొరికేవి. బీడు భూముల్లో, పర్వత ప్రాంతాల్లో తొలకరి వర్షాలు కురిసినప్పుడు జూన్ నుంచి జూలై మాసంలో మొలకెత్తి, ఆగస్టు నుంచి అక్టోబరు వరకు మనకు లభిస్తాయి. మార్కెట్‌లో ధర ఎక్కువగా ఉన్నా.. ఔషధాల గని కావడంతో ప్రజలు కొనేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. వానాకాలంలో విరివిగా దొరికే బోడ కాకర కాయలను తినడం వల్ల భయంకరమైన వ్యాధులు రాకుండా అరికట్టవచ్చని చెబుతున్నారు.ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో...

బోడ కాకరకాయలు తినడం వల్ల సీజనల్ వ్యాధులతో పాటు బీపీ, షుగర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు అదుపులో ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. 'మటన్, చికెన్ దండగా బోడ కాకరకాయ ఉండగా' అన్న సామెత ఈ ప్రాంతంలో నానుడిలో ఉంది. వీటిలో బీ1, బీ2, బీ3 విటమిన్లు, క్యాల్షియం, పొటాషియం వంటి మూలకాలు ఉంటాయని డాక్టర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మనిషి శరీరంలోని 15 రోగాలను నయం చేసే ఔషధ గుణాలు బోడ కాకరకాయలో ఉన్నాయని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు

## పీఎం కిసాన్ పథకం.. మరో ఐదేళ్లు



భానుపురి/సూర్యాపేట టౌన్

దేశవ్యాప్తంగా రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్రం అమలు చేస్తోన్న పీఎం-కిసాన్ పథకాన్ని మరో ఐదేళ్లు 2030-31 ఆర్థిక సంవత్సరం వరకు పొడిగిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇందుకోసం రానున్న ఐదేళ్లకు గాను రూ.3.15 లక్షల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో దీనికి ఆమోదం తెలిపినట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఐదేళ్లలో 5000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా 'ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజన'కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.5070 కోట్లు కేటాయించింది. ఖేలో ఇండియాకు రూ.29వేల కోట్లు, సముద్ర మంథన్ పథకానికి రూ.84వేల కోట్లు, సొరంగాల నిర్మాణం కోసం రూ.9779 కోట్లు కేటాయిస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది.

# పబ్లిక్ క్లబ్‌లో పికిల్‌బాల్ కోర్టు ఏర్పాటు చేయాలని తీర్మానం

భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట జిల్లా కేంద్రం లోని పబ్లిక్ క్లబ్‌లో సభ్యుల సౌకర్యాల అభివృద్ధి, క్లబ్ మౌలిక వసతుల మెరుగుదలపై శుక్రవారం పబ్లిక్ క్లబ్ కమిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. క్లబ్ గౌరవ అధ్యక్షులు, ఆర్‌డీఓ వేణుధవరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. గౌరవ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో క్లబ్ సభ్యుల వినోదం, ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా పికిల్‌బాల్ కోర్టు ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. అలాగే క్లబ్ విద్యుత్ అవసరాలను తీర్చేందుకు సోలార్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆర్‌డీఓ సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న జెండా వందనం నిర్వహించడంతో పాటు క్లబ్ సభ్యులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేయాలని నిర్ణయించారు. అదేవిధంగా క్లబ్ సభ్యుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మరణించిన సభ్యుల కుటుంబాలకు ప్రస్తుతం అమలులో ఉన్న రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని కొనసాగించాలని సమావేశం తీర్మానించింది. నైజాం కాలంలో నిర్మించబడిన క్లబ్ పాత వారసత్వ భవనాన్ని పరిశీలించి, అవసరమైన మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అలాగే క్లబ్ ప్రాంగణంలో సిమెంట్ ప్లానింగ్ పనులు చేపట్టే అంశాన్ని 2027 జనవరిలో జరిగే సర్వసభ్య సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో క్లబ్ ఉపాధ్యక్షుడు మద్రు హనుమంత రావు, సహాయ కార్యదర్శి బోల్లెద్దు దశరథ, క్లబ్ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు పోలేబోయిన నర్సయ్య యాదవ్, రాచకొండ శ్రీనివాస్, గవ్వ కృష్ణారెడ్డి, గవ్వ కేశవరెడ్డి, ఫరీదుద్దిన్ అహ్మద్, నిమ్మల వెంకటేశ్వర్లు, చల్ల సత్యనారాయణతో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో గోరింటాకు వేడుకలు

భానుపురి /సూర్యాపేట కల్చరల్

సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి ఆధ్వర్యంలో ఆషాడ మాసం సందర్భంగా గోరింటాకు వేడుకలు ఫ్రెండ్షిప్ డే వేడుకలు శుక్రవారం జిల్లా కేంద్రంలోని గీతా మందిరంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మన సంస్కృతి సాంప్రదాయాలకు విలువనిస్తూ మహిళలకు ఇష్టమైన గోరింటాకు వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షురాలు గరినే ఉమా మహేశ్వరి పాల్గొనగా ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఓరుగంటి విజయలక్ష్మి, ట్రెజరర్ ఆరేటి వెంకటలక్ష్మి, గౌరవాధ్యక్షురాలు బ్రాహ్మణులపల్లి తరంగిణి, వర్కింగ్ ప్రెసిడెంట్ బెలిదే రాధ, సెక్రటరీ లకుమారపు పద్మజ, ట్రెజరర్ ఓరుగంటి లావణ్య, గౌరవ సలహాదారులు గుండా సుధామాధురి, రాష్ట్ర మహిళా సంఘం సభ్యులు దేవరశెట్టి ఉమారాణి, తేల్లాకుల శ్రీదేవి, తోట కమల, ఉపాధ్యక్షురాలు ఊటుకూరు కవిత, వజీనేపల్లి మాధవి లత, గుడుగుంట్ల లక్ష్మి, పోలా సుధామణి, నెమలిపూరి సునీత, కక్కిరెణి అనిత, మిరియాల సరిత తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.







# ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

భానుపురి/సూర్యాపేట కలెక్టరేట్

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.8,500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విద్యార్థుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సూర్యాపేట కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ర్యాగ అరుణ్‌కుమార్ ఆదేశాల మేరకు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పోలోజు మహేష్ చారి ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, జిల్లా అధ్యక్షుడు పోలోజు మహేష్ చారి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం విద్యార్థుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని, అలాంటి రాష్ట్రంలో ఫీజు బకాయిలను విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు. ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో అనేక కళాశాలలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో ఉన్నత విద్య కోసం వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. బకాయిలను విడుదల చేయక పోతే తమ సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో జనసేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు తగుళ్ల జనార్దన్ యాదవ్, టీఆర్వీఎస్ జిల్లా అధ్యక్షులు మడిపెల్లి సాయితేజ, యశ్వంత్, మనోజ్, ఉమేష్, చింటు రమ్య, లక్ష్మి, ప్రణవి, నరేష్ సతీష్, శశిప్రీతం తదితరులు ఉన్నారు.




## ప్రాణం పోసిన రోడ్డు గుంతలు

### -గుంతలతో తిరిగొచ్చిన ప్రాణం.....

భానుపురి/ఏలూరు



భుజబలపట్నం మాజీ సర్పంచ్ రామతులసి (48) అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ప్రకటించిన వైద్యులు.అనంతరం ఆమె మృతదేహాన్ని అంబులెన్స్‌లో స్వగ్రామానికి తీసుకెళ్తుండగా, మార్గమధ్యంలో రోడ్డుపై ఉన్న గుంతలో ఒక్కసారిగా కుదుపునకు గురైన అంబులెన్స్.ఆ కుదుపు తర్వాత రామతులసి ఊపిరి పీల్చడం ప్రారంభించినట్లు గుర్తించిన కుటుంబసభ్యులు. తిరిగి వెంటనే ఆమెను ఆస్పత్రికి తరలించగా, ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని తెలిపిన వైద్యులు.ఏలూరు జిల్లా కైకలూరులోని రోడ్డుపై గుంతలో జరిగిన ఈ ఆశ్చర్యకర ఘటన....

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

### అంత్యక్రియలో పాల్గొన్న కేటీఆర్, జగదీష్ రెడ్డి



భానుపురి/నర్సంపేట

గత కొంతకాలంగా అనారోగ్యంతో పోరాడి మరణించిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అంత్యక్రియలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో కలిసి పాల్గొన్న మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి..